


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 579 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర 07 శుక్రవారం నవంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం



# వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనదే

మంగళగిరి, సింహగర్జన సంపాదకుడు, డా సునీల్ కుమార్ యాండ్ర, నవంబర్ 06 : మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రణ నినాదంలా నిలిచింది వందేమాతరం. బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించింది. స్వతంత్ర సమరయోధులకు మనో బలాన్ని ఇచ్చింది. బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయపెట్టింది. భారతీయుల నోట మంత్రంలా మారిన వందేమాతరాన్ని పలికితే జైళ్ల పాల్జేశారు. ఈ రోజుకీ వందేమాతరం ఆలపించినా, విన్నా నరనరాన దేశభక్తి నిండుతుంది. ఒళ్ళు పులకరిస్తుంది. బంకిమ్ చంద్ర ఛటర్జీ మన జాతికి అందించిన ఆ గేయంలో ఉన్న శక్తి అది. పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావి తరాలకు ఘనంగా తెలియచేయాలి. ఈ గేయం శుక్రవారం నాటికి 150 ఏళ్ళు పూర్తి చేసుకొంటుంది. దేశవ్యాప్తంగా నిర్దేశిత సమయంలో ప్రజలందరూ వందేమాతరం ఆలపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నేడు ఉదయం 10 గంటలకు ప్రతి ఒక్కరం వందేమాతర గేయాన్ని ఆలపిద్దాము. వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనందరిదీ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

-తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
-ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
-20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
-ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
-రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



2

## రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది

నియోజకవర్గ వెనుకబాటుకు బీఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలన్న కేంద్ర మంత్రి



2




## రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్..

-రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

-ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో రూ. 11.14 కోట్ల ఆస్తుల అటాచ్
-రైనాకు చెందిన రూ. 6.64 కోట్ల మ్యూచువల్ ఫండ్స్ జప్తు
-ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి సీజ్
1xBet యాప్‌ను ప్రమోట్ చేసినందుకు ఈడీ చర్యలు



2



# భగవద్గీతా శ్లోకాల జాతీయ పోటీ

## - హైదరాబాద్‌లో 'ఏకదంత' సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభం



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 06 : సంస్కృత భాషా మహిమాన్వితాన్ని పునరుద్ధరించేందుకు, 'ఏకదంత %-% ది స్కూల్ ఆఫ్ యాన్షెంట్ స్టడీస్' సంస్థ జాతీయ స్థాయిలో "భగవద్గీతా శ్లోకాల పోటీ %-% 2025"ను ప్రారంభించింది. గీతాజయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సంస్కృత శ్లోకాల పఠనాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన ఆచార్య చింతకింది సద్గుణా మాట్లాడుతూ సంస్కృత శబ్దం ఆధ్యాత్మిక శక్తిని కలిగి ఉంటుంది. గీతా శ్లోకాల పఠనంతో భాషా సౌందర్యం మాత్రమే కాక, అంతరాత్మ శాంతిని కూడా పొందవచ్చు. ప్రతి భారతీయుడు కనీసం కొన్ని గీతా శ్లోకాలు నేర్చుకోవాలని ఈ పోటీ ద్వారా మేము ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.

**పోటీ విభాగాలు :**

దేశవ్యాప్తంగా పాల్గొనదగిన ఈ పోటీలో మూడు విభాగాలుగా ఉంటుంది.

జూనియర్స్ (15 సంవత్సరాల లోపు) : 2 సంస్కృత శ్లోకాలు ౹ వాటిలో ఒకటి తప్పనిసరిగా భగవద్గీతా శ్లోకం ఉండాలి.

యువత (16%-%30 సంవత్సరాలు) : 3 శ్లోకాలు ౹ రెండూ గీతా శ్లోకాలు తప్పనిసరి.

వయోజనులు (30 సంవత్సరాలు పైబడిన వారు) : 5 శ్లోకాలు ౹ మూడు గీతా శ్లోకాలు తప్పనిసరి.

పాల్గొనేవారు తమ శ్లోకాల అర్థం లేదా సందేశాన్ని సంస్కృతం, ఆంగ్లం లేదా స్థానిక భాషలో సంక్షిప్తంగా వివరించాలి. వీడియో నాణ్యత %ఎఱ (1920ఐ%1080)లో ఉండాలి. ధ్వని స్పష్టంగా, వెలుతురు సరిపడుగా ఉండాలి. పాల్గొనేవారు సాంప్రదాయ భారతీయ దుస్తులు ధరించి, తిలకం / భస్మం / కుంకుమ ధరించడం ద్వారా భక్తి సూచన చూపాలి. నేపథ్యం శుభ్రంగా, భక్తి వాతావరణం కలిగిన స్థలంలో (దేవాలయము, పాఠశాల, సాదా గోడ మొదలైనవి) ఉండాలి. వీడియో వ్యవధి విభాగం ఆధారంగా 1 నుండి 5 నిమిషాల మధ్యలో ఉండాలి.

- తీర్పు కమిటీ సభ్యులు

ఈ పోటీకి దేశవ్యాప్తంగా పేరుగాంచిన సంస్కృత పండితులు జడ్జీలుగా వ్యవహరిస్తున్నారు.

త్రివిక్రమానంద స్వామిజీ, హైదరాబాద్ ౹ వేద, ఉపనిషత్, గీతా బోధకుడు. అనేక శిష్యులకు గీతా పఠన శిక్షణ అందించారు.

టి.విశ్వేశ్వర గారు, గీతా ఆచార్య, గీతా పారాయణ వైభవ శిరోమణి ౹ గీతా పారాయణ సంప్రదాయ ప్రచారంలో దేశవ్యాప్తంగా ప్రసిద్ధి.

డాక్టర్ రాహుల్ మైటి, (%దీ.ా., వీ.ా. (+శీశ్రీ౹స వీవఝశ్రీఅర్), వీ్రాష్ట్రఅశ్రీ., చీజు, జీ=ఖీ, ్రాష్ట్ర.ణ. అఅ ఝఅంనేతీఙ్) ౹% ఆధునిక పద్ధతిలో గీతా బోధన, సంస్కృత పరిశోధనలో కీలక పాత్ర.

**- బహుమతులు :**

శ్లోకాల ఉచ్చారణ, భక్తి భావం, ప్రదర్శన, అర్థవివరణ వంటి అంశాల ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు. ప్రతి విభాగంలో జాతీయ స్థాయి విజేతలకు ఏకదంత కిట్ సర్టిఫికెట్ అవార్డులు ఇవ్వబడతాయి. ఎంపికైన వీడియోలను ఏకదంత యూట్యూబ్ చానెల్‌లో ప్రసారం చేయబడతాయి.

వీడియో సమర్పణ వివరాలు

పోటీకి సంబంధించిన మరిన్ని వివరాల కోసం

**సంప్రదించండి: 9989612512**

# రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్..

భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) భారీ షాక్ ఇచ్చింది. ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో వారిద్దరికీ చెందిన రూ. 11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు ఈడీ అధికారులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టవిరుద్ధమైన ఆఫ్‌షోర్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1%ఇదీవ్%, దాని అనుబంధ బ్రాండ్లపై కొనసాగుతున్న విచారణలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అటాచ్ చేసిన ఆస్తులలో సురేశ్ రైనా పేరు మీద ఉన్న రూ. 6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, శిఖర్ ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి ఉన్నాయని వివరించారు. దేశంలోని పలు రాష్ట్రాల పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. 1%ఇదీవ్% అనుబంధ సంస్థలను ప్రమోట్ చేసేందుకు రైనా, ధవన్‌లు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ప్రమోషన్ల కోసం వారికి అందిన చెల్లింపులను, వాటి అక్రమ మూలాలను దాచిపెట్టేందుకు క్లిష్టమైన విదేశీ లావాదేవీల ద్వారా మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ సొమ్మును బెట్టింగ్ కార్యకలాపాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయంగా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా 1%ఇదీవ్% దేశవ్యాప్తంగా 6,000కు పైగా అకౌంట్ల ద్వారా భారీ నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్లు ఈడీ కనుగొంది. వినియోగదారుల నుంచి సేకరించిన నిధులను సరైన కేవైసీ లేకుండా పలు పేమెంట్ గేట్‌వేల ద్వారా మళ్లించి, నిధుల మూలాలను మరుగుపరిచినట్లు వెల్లడైంది. నాలుగు పేమెంట్ గేట్‌వేలపై జరిపిన సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని, 60 బ్యాంకు ఖాతాల్లోని రూ. 4 కోట్లకు పైగా నిధులను ఫ్రీజ్ చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు రూ. 1,000 కోట్లకు పైగా మనీ లాండరింగ్ జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఈడీ కీలక సూచనలు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. సున్నితమైన బ్యాంక్ ఖాతా వివరాలను గుర్తుతెలియని సంస్థలతో పంచుకోవద్దని కోరింది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించినట్లు తేలితే మనీ లాండరింగ్ నిరోధక చట్టం (%భీవిూా%) కింద ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ అధికారులు తెలిపారు.




# ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఏ పార్టీ గెలుస్తుందనే దానిపై సర్వేల్లోనూ స్పష్టత రావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతున్నారనే విషయంలో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ హామీల గురించి ప్రస్తావించడం లేదని, ఇచ్చిన గ్యారంటీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. ఉచిత బస్సు పథకం గురించి మాట్లాడుతున్నారని, అన్ని సమస్యలకు అదే పరిష్కారమన్నట్లు వ్యవహరించడం వారి మూర్ఖత్వమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ఎక్కువ వాటా కేంద్రానిదేనని, ఆ పథకాన్ని ఆపేస్తామని సీఎం ఎలా అంటారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుకు గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఉండే కనీస అభివృద్ధి కూడా ఇక్కడ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి కూడా నిధులు లేవని విమర్శించారు. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైందని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత, బీఆర్ఎస్‌పై నమ్మకం లేకపోవడంతో జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోలేకపోతున్నారని, ఈ గందరగోళం సర్వేల్లోనూ ప్రతిబింబిస్తోందని ఆయన విశ్లేషించారు

# కలికిరి సిఎచ్‌సి సందర్శించిన డీ.సీ.హెచ్.ఎస్ డాక్టర్ ఆంజనేయులు.

పీలేరు ఇంచార్జ్ (కలికిరి,) నవంబర్ 6:

కలికిరి డీ.సీ.హెచ్.ఎస్ డాక్టర్ ఆంజనేయులు కలికిరి సిఎచ్‌సి ని గురువారం సందర్శించి, ఓపి, ఐపి, డెలివరీలు, ఈహెచ్ఆర్, ఎన్టీఆర్ వైద్యసేవ, ఏబీహెచ్ఏ, ఎఫ్ఆర్ఎస్, ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ మరియు డైట్ రికార్డులను తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్, ఎన్టీఆర్ వైద్యసేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. సానిటేషన్ సిబ్బందికి జీతాలు రాలేదని అడగగా, వెంటనే సానిటేషన్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి సాయంత్రం లోపల వారికి జీతాలు జమ అవుతాయని తెలిపారు. కొత్త భవనంలో మాత-శిశు వైద్యసేవలు, ఎక్స్‌రే, ల్యాబ్ సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత భవనం పునరుద్ధరణలో ఉండటంతో తాత్కాలికంగా ఓపి, ఐపి సేవలను కొత్త భవనంలో కొనసాగిస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. పాము కాటు, కుక్క కాటుకు సంబంధించిన మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హార్ట్ అటాక్ రోగుల కోసం నలభై వేల రూపాయల విలువ చేసే టెనెక్టప్లేస్ ఇంజెక్షన్ అందుబాటులో ఉందని, గుండె నొప్పి వచ్చినప్పుడు ఈసీజీ తీసి అవసరమైతే వైద్యులు ఆ ఇంజెక్షన్ ఇస్తారని తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వై. పవన్ కుమార్, డాక్టర్ ఉదయకిరణ్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ సిమ్రన్, ఇన్‌చార్జ్ హెడ్ సిస్టర్ వనజమ్మ, ఫార్మసిస్ట్ మొయినుద్దీన్, రేడియోగ్రాఫర్ వెంకటరమణ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతిలో మహిళలు భాగస్వాములు కావాలి

## - యువత పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేయాలి

## - రావులపాలెం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

రావులపాలెం, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 06 : యువత, మహిళలు పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేసి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని రావులపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రావులపాలెం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఎంఎస్ఎమ్ఈ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ సాయినాధ్ జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, ఫిషరీస్ ఏడి వర్ధన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో చాగంటి సుబ్రహ్మణ్యం, ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని కొబ్బరి, అరటి, చేపల ఉత్పత్తుల ఆధారిత అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చు, అని సూచించారు. యువత



తమ కాళ్లపై తాము నిలబడాలని, ప్రభుత్వం అందించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ యువత, మహిళలు పరిశ్రమలు స్థాపించి తమ కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐపీఓ ఏర్పాటు చేయబడిందని, దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వ పథకాలపై మరింత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఎంఎస్ఎమ్ఈ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విప్లవ అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి - కార్మికుల పిలుపు

జగ్గంపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 06 : నవంబర్ మాసమంతా విప్లవ అమరవీరుల సభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గోకవరం మండలం శివరామ పట్నం గ్రామంలో గురువారం నాడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ పీడిత జన విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసి ,పోలీసు బూటకపు ఎన్కౌంటర్లో అమరులైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, రంగవల్లి అక్క, జెసిఎస్, రియాజ్, దేవన్న మొదలగు ఎందరో వీరులు నవంబర్లోనే మరణించారని ఆయన తెలిపారు. భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం పోరాటం చేసిన అమరులకు జోహార్లు అర్పించుకుంటున్నాం. రాష్ట్రంలో ఆ అమరుల పోరాట స్ఫూర్తితోనే ఇళ్ల స్థలాలు ,ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు, దేవాదాయ ధర్మాదాయ భూములు పోరాటం చేసి, పేద ప్రజలకు పంచిపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. గోకవరం మండలం శివరాం పట్నం గ్రామంలో గత 25 సంవత్సరాల నుండి సుమారు 36 ఎకరాల భూమిని ఆ గ్రామ ప్రజలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. పొజిషన్ లో ఉన్న వారికే పట్టాలు మంజూరు చేయాలని, ఆన్లైన్లోకి పొజిషన్ లో ఉన్న వారి పేర్లు ఎక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ నెల జగ్గంపేట, కాకినాడ, రాజమండ్రి, రంపచోడవరం లలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలను కార్మికులు, కర్షకులు, రైతు కూలీలు, విద్యార్థి మేధావులు పాల్గొని జయప్రదం చేస్తారని ఆయన పిలుపునిచ్చారు. ఈ




కార్యక్రమంలో ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పి.డి.ఎస్.యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు కె.రామలింగేశ్వరరావు, ప్రగతిశీల మహిళాసంఘం (స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత, గ్రామ నాయకులు జి.బాబు, పెద్ద, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సమావేశంలో ప్రజా సమస్యలపై గలమెత్తిన సామాన్యునిగొంతుక అనంతగిరి జడ్పిటిసి దీసరిగంగరాజు...

**-విశాఖపట్నం ఉమ్మడి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 2వ 4వ స్థాయి సంఘాల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగింది**

**-సమావేశంలో అనంతగిరి లిజడ్పిటిసి దీసరి గంగరాజు ప్రజాసమస్యలపై మాట్లాడుతూ..!!**

అనంతగిరి నవంబర్ 06:అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 11 మండలాల్లో ఐటిడిఎ పరిధిలోని గల గిరిజన సంక్షేమ బాలబాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థుల మరణాలు అరికట్టాలి. ఇటీవల కాలంలో వరుస మరణాలతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.మరోవైపు ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.ఒక్కొక్క పాఠశాలకు 300 నుండి 600 వరకు విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారు.వారి ఆరోగ్య సంరక్షణ చూసుకోవడం కోసం నేటి వరకు ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్లు గాని ఎ.ఎన్.ఎమ్.లు గాని నియామకం చేపట్టాక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది.ఈ మరణాలన్ని ప్రభుత్వ హత్యలే....!ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు.గిరిజనులు అంటే అంత నిర్లక్ష్యమా,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ బొర్రా ఆశ్రమ పాఠశాలలో నేటికి కూడా విద్యార్థులు బురద నీరు త్రాగుతున్నారు.వంట నీరు,త్రాగునీరు బురద నీరే సంబంధిత ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వారు,డిప్యూటీ డైరెక్టర్ డి.డి ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం చెప్పాలి.విద్యార్థుల మరణాలు ఇలాంటి నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయి.ప్రాధమిక పాఠశాలాలు దముకు ప్రహరీ గోడ నిర్మించాలి.డొంకపుట్టు పాఠశాలకు అదనపు భవనం నిర్మించాలి.జిల్లా వ్యాప్తంగా ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.పాడేరు ఐటీడీఏ పరిధిలో ఆగష్టు 24 న జరిగిన ఆశా వర్కర్ల పోస్టుల నియామకంలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని ఉన్నత స్థాయిలో గల అధికారులు ఇటువంటి తప్పిదాలను అవకాశం ఇవ్వకూడదని అర్హులైన వారు కొంతమంది నష్టపోయారని జిల్లా కలెక్టర్ మరల రీ-ఇంటర్వ్యూలు నిర్వహించాలని సభ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 750 ఆశా వర్కర్ల పోస్టులు భర్తీ చేయవలసి ఉందని, వెంటనే భర్తీ చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఆర్.ఎండ్.బి. అధికారులు,డ్వామా ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ అధికారులు రోడ్లకు ఇరువైపులా ఏర్పాడిన గుంతలు మూయాలి.రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న తుప్పలను తొలగించాలని లేని యెడల తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి.సివిల్ సప్లయ్ అధికారులు జి.సి.సి అధికారులు ప్రజలకు అందే ఉచిత వంట గ్యాస్ లపై ఈకెవైసిలపై అవగాహన కల్పించాలని దాని వలన చాలా మంది లబ్ధిదారులు నష్టపోతున్నారు.వెంటనే అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేసి ఈకెవైసిలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అరకు జడ్పీటీసీ శెట్టి రోషిణి,వివిధ మండలాల జడ్పీటీసీ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ దుర్వాసన లేకుండా చర్యలు చేపట్టండి.

## - స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

గాజువాక, నవంబర్ 6 : జివిఎంసి జోన్-6 పరిధిలో గల గాజువాక డంపింగ్ యార్డ్ లో దుర్వాసన లేకుండా చర్యలు చేపట్టాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన గాజువాక డంపింగ్ యార్డ్ లను 67, 76 వార్డుల కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గాజువాక డంపింగ్ యార్డ్ దుర్వాసనతో వెదజల్లుతున్నందున స్థానికులు విన్నపం మేరకు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కు తెలియపరిచినందున దానిని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుండి దుర్వాసన లేకుండా చర్యలు చేపట్టాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ నుండి కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో ఎందుకు వ్యర్థాలు ఇంకా ఉన్నాయని అధికారులను ఆరా తీయగా! ప్రతిరోజు 3 వాహనాల ద్వారా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు వ్యర్థాలను తరలించడం జరుగుతుందని, ఏడాదికి 70 టన్నుల వ్యర్థాలను తరలిస్తున్నామని, దాదాపు 100 టన్నులు ఉత్పత్తి అవుతుందని, 30 టన్నులు నిల్వ ఉంటుందని, అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు అదనంగా చాలా వరకు సిల్ట్ తీయడం జరిగిందని అది డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిందని, పిఎల్ %ఽ% సి, మెకానికల్ విభాగంతో మాట్లాడి అదనపు వాహనాలను ఏర్పాటు చేసి వారం రోజుల్లో మొత్తం వ్యర్థాలను తరలిస్తామని సహాయ వైద్యాధికారి కిరణ్ కుమార్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కు తెలిపారు. డంపింగ్ యార్డ్ తరలించేందుకు అవకాశం లేనందున దుర్వాసన వెదజల్లకుండా మార్గాలను అన్వేషించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి, సహాయక వైద్యాధికారి డా.కిరణ్ కుమార్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శిలు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# పేదల ఆర్థిక ప్రగతికి పి-4 దోహదం

## - మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

కొండపల్లి, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 06 : పేదల ఆర్థికస్థితిని మెరుగు పర్చడమే పి-4 కార్యక్రమ ప్రధాన లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. పి-4 కార్యక్రమంలో భాగంగా మైలవరం జ్యుయలరీ షాప్స్ ఆధ్వర్యంలో మేడసాని కిషోర్ సౌజన్యంతో కొండపల్లిలో 10 కుటుంబాలకు రూ.80 వేల విలువైన సామాగ్రి, నగదును ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దార్శనికులు సిఎం చంద్రబాబు ఆలోచనలో నుంచి పి-4 ఉద్భవించిందన్నారు. సంపద కలిగిన కుటుంబాలు అట్టడుగున ఉన్న కుటుంబాలకు అండగా నిలబడటమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. పేదల సాధికారత కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఉన్నత కుటుంబాల వారంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పేద కుటుంబాలను ఆదుకున్న దాతలను అభినందించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు(గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

సఖినేటిపల్లి నవంబర్ 6:డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం లో 1650 కోట్ల సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ మంచినీటి సరఫరా లో భాగంగా సఖినేటిపల్లి, రామేశ్వరం, మోరి గ్రామంలో వాటర్ ట్యాంకులకు రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ శంకుస్థాపనలు చేసినారు. సఖినేటిపల్లి, రామేశ్వరం, మోరి గ్రామాలలో వాటర్ ట్యాంకులకు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ శంకుస్థాపనలు చేసి, ఎమ్మెల్యే మాట్లాడుతూ బొబ్బర్లంక వాటర్ గ్రిడ్ నుండి రాజోలు నియోజకవర్గానికి పైపులైను ద్వారా మంచినీటి సరఫరా జరగనుందని,రూ.1650 కోట్ల సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ భాగంగా అనేక వాటర్ ట్యాంకులు నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. సఖినేటిపల్లి గ్రామం చింతావారిపేట నందు 60 లీటర్ల వాటర్ ట్యాంకునకు, సఖినేటిపల్లి గ్రామము దొడ్డావారి పేట నందు 40 లీ. వాటర్ ట్యాంకునకు, రామేశ్వరం గ్రామము ఎస్.సి కాలనీ నందు 40 లీ వాటర్ ట్యాంకునకు, మోరి గ్రామము నక్కలపర్రు నందు 40 లీ. వాటర్ ట్యాంకునకు శంకుస్థాపన చేశారు. రాజోలు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సురక్షిత మంచి నీరు అందివ్వడమే నా లక్ష్యం అని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తానని తెలియజేశారు. రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, పారిశుధ్యం మీద పూర్తి స్థాయి దృష్టి సారిస్తున్నాని ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని,రామేశ్వరం గ్రామం నందు దొమ్మేటి వెంకటరెడ్డి రైస్ మిల్ వద్ద నూతనముగా రూ 19.20 లక్షలు ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సి.సి.రోడ్ ను ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమాలలో ఎన్డీఏ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహస్వామి కి లక్ష విరాళం

సఖినేటిపల్లి, ఎ నవంబర్ 6:డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయములో నిర్వహించే నిత్యాన్నదానట్రస్ట్ నకు కడియం మండలం బుర్రిలంక వాస్తవ్యులు కొత్తపల్లి రామకృష్ణ దంపతులు 1,00,116. రూ.లు విరాళముగా సమర్పించియున్నారు. వీరికి శ్రీ స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఏం నాగ వరప్రసాద్ శ్రీ స్వామి వారి చిత్రపటం, ప్రసాదములను అందజేయుటమైనది.

# వృద్ధాశ్రమంలో తన జన్మదిన వేడుకలు జరుపుకున్న జనసేన 61వ వార్డు వీరమహిళ

నవంబర్ 6మల్కాపురం
జీవీఎంసీ,61వ వార్డు జనసేన వీర మహిళ అయినటువంటి ఎన్.శంకరమ్మ తన జన్మదిన సందర్భంగా ఆర్. టి.సి కాంప్లెక్స్ వద్ద ఉన్నటువంటి వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు ఉదయం టిఫిన్ పంపిణీ చేసి వారితో సమయం కేటాయించటం జరిగింది. ఇందుకు గల కారణం ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ ఏ కారణమని ఒక సాధారణ మహిళగా మొదలయ్యి ఇప్పుడు జనసేన వీర మహిళగా స్వచ్ఛందంగా బయటకు వచ్చి ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొని చేస్తున్నాం అంటే అది కేవలం పవన్ ను స్ఫూర్తిగా తీసుకోవటమే అని వ్యాఖ్యానిచారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ గెలుపు ఖాయం

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండా నగేష్



ాగర్ కర్నూల్ నవంబర్ 6
నేడు జూబ్లీహిల్స్ లో జరిగిన ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో పాటు కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుగు కోసం ఎర్రగడ్డ డివిజన్ ఫాతిమా నగర్ లో ఇంటింటి ప్రచార నిర్వహించడం జరిగింది అని కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా సీనియర్ నాయకులు కొండా నగేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ విట్టల్ మరియు ఎర్రగడ్డ డివిజన్ నాయకులు నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నాలుగో టీ20లో సూపర్ విక్టరీ

**48 పరుగుల తేడాతో విజయం**

**అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు**

**5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం**

**మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్**




క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు)లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది.అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో వికెట్ పడగొట్టారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజులో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదానంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటింగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ(5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తీ సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ కాస్త వేగంగా ఆడి ఉంటే టీమిండియా మరో 10-20 పరుగులు అదనంగా చేసి ఉండేది.



## ఫిల్మ్ సిటీ ఏర్పాటు యోచనలో ప్రభుత్వం : భట్టి

హైదరాబాద్ , సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 06 : రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సినిమా రంగ ప్రముఖుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వమే మేలు చేసిందని ఆయన పేర్కొన్నారు. అన్నపూర్ణ, పద్మాలయ, రామానాయుడు వంటి స్టూడియోలు కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. పరిశ్రమకు ఏ సమస్య వచ్చినా, ఎలాంటి వినతి వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని భట్టి భరోసా ఇచ్చారు.

## కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూత

శాండల్‌వుడ్‌లో విషాదం నెలకొంది. కన్నడ నటుడు, 'కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కన్నడ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హరీశ్ రాయ్ తన సుదీర్ఘ నట జీవితంలో ఎన్నో సినిమాల్లో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. 'ఓం' (1995) సినిమాలో డాన్ రాయ్‌గా, 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా గా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాయి. మూడేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో హరీశ్ రాయ్ తన అనారోగ్య పరిస్థితిని వెల్లడించారు. ఆర్థిక సాయం చేయాలని ఆయన సినీ ప్రముఖులను కోరగా, పలువురు హీరోలు స్పందించి సహాయం అందించారు. కేజీఎఫ్‌లో హరీశ్ రాయ్ గడ్డం పెంచడానికి కూడా ఒక కారణం ఉంది. ఆ టైంలో అతడు క్యాన్సర్‌తో బాధ పడుతుండగా.. క్యాన్సర్ వలన గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచానంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.




## 'ఎస్ఎస్ఎంబి 29' మూవీపై వీడిన ఉత్కంఠ

**15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి**




ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్-ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com